క్లుప్తంగా

నేటి నుంచి 'వస్తున్నా మీ కోసం' పాదయాత్ర

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్ నియోజకవర్గంలో ప్రజాసమస్యలు తెలుసుకొని.. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేందుకు శుక్రవారం నుంచి 'వస్తున్నా మీకోసం' పేరిట పాదయాత్ర ప్రారంభించనున్నట్లు ఉద్యమనేత, కాంగ్రెస్ నాయకులు కూచాడి శ్రీహరిరావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 6:30 గంటలకు లక్ష్మణచాంద మండలం బోరిగాంలో పాదయాత్ర ప్రారంభమై వడ్డేపల్లి, బోరిగాం తాండ, కాశీగూడ గ్రామాల్లో కొనసాగుతుందని పేర్కొన్నారు.

తానూరులో పంట నష్టం సర్వే


సర్వే చేస్తున్న వ్యవసాయాధికారి సంఘవి

తానూరు: భారీ వరదలతో దెబ్బతిన్న పంటలను వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురువారం వ్యవసాయాధికారి సంఘవి రైతులను కలిసి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. వాగుకు ఇరువైపులా దెబ్బతిన్న పంటల వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు. ఆమె వెంట పలువురు రైతులు ఉన్నారు.

సదర్మాట్‌కు కొనసాగుతున్న వరద

ఖానాపూర్: మండలంలోని మేడంపల్లి గ్రామంలో ఉన్న సదర్మాట్‌కు వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన భారీగా వర్షాలు కురుస్తుండటంతో సదర్మాట్‌కు వరద వచ్చి చేరుతోంది. గురువారం సదర్మాట్ వద్ద 8.5 ఫీట్లలో నీటి నిల్వ ఉంది. కాగా దిగువకు 8,270 క్యూసెక్కుల నీరు గోదావరిలోకి వదులుతున్నట్లు ఏఈఈ ఉదయ్ తెలిపారు.

ఉచితంగా కంటి పరీక్షలు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలో డాక్టర్స్‌లైన్‌లో ఉన్న ఐస్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి పరీక్షలు చేస్తామని.. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు ఫరాన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వయసు పైబడిన వారికి కంటి శుక్ల పరీక్షలు చేస్తామన్నా రు. ప్రతి సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 11:30 నుంచి సాయంత్రం ఏ డు గంటల వరకు పరీక్షలు చేస్తామని పేర్కొన్నారు.

మొక్కలు నాటిన పోలీసులు


మొక్క నాటుతున్న పోలీసులు

కుంటాల: హరితహారంలో భాగంగా మండలంలోని అంబుగామ గ్రామంలో గురువారం పోలీసులు మొక్కలు నాటారు. ఏఎస్సై రాందాస్, సర్పంచ్ బాపురావు, పంచాయతీ కార్యదర్శి ఎండీ కైసర్, పోలీసు సిబ్బంది, రతన్‌పటేల్, శ్యాం, తదితరులున్నారు.

ఆర్థిక చేయూత

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని ఈశ్వరి అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కూచాడి శ్రీహరిరావు గురువారం రూ.ఐదు వేలను మండల నాయకులు ఈటెల శ్రీనివాస్‌తో పంపి బాధిత కుటుంబానికి అందేలా చూశారు. శ్రీకాంత్, వినేశ్, రవి, పృథ్వీరాజ్, రజనీకాంత్ ఉన్నారు.

జీపుయాత్ర కరపత్రం ఆవిష్కరణ

ఖానాపూర్: సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ, ప్రభుత్వ విద్యాపరిరక్షణలో భాగంగా ఎస్ ఎఫ్ఐ ఈనెల ఏడు నుంచి 11వ తేదీ వర కు నిర్వహించే సమరభేరి జీపు యాత్రను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యుడు ఉదయ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో జీపుయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంఈవో పోస్టుల భర్తీ, బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల డిమాండ్లు పరిష్కరించి ఖానాపూర్, ముధోల్‌లో ప్రభుత్వ డిగ్రీ, నిర్మల్‌లో ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. మదన్, ఆదిత్య, ఇర్ఫాన్ తదితరులు ఉన్నారు.

ఈవీఎంలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్లు

సోన్: మండలంలోని న్యూవెల్మల్, బొప్పారం గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద గురువారం ఈవీఎం, వీవీప్యాట్ల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల ఎన్నికల సూపర్‌వైజర్లు విజయ, నిశిత ఓటు వేసే విధానం, ఓటుహక్కు ప్రాధాన్యత వివరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తాహెర్ ఖాన్, అంగన్‌వాడీ టీచర్లు అనురాధ, శకుంతల, రామదేవి, రాజమణి, ఆశా వర్కర్లు లావణ్య, కళావతి తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న సాగు పనులు


నిర్మల్‌రూరల్: వెంగ్వపేట్‌లో పాతసైకిల్‌తో కలుపు తీస్తున్న సోదరులు


సారంగపూర్ : ధని శివారులో పత్తిలో కలుపు తీస్తున్న మహిళలు


సారంగపూర్‌లో పొలాన్ని నాటుకు సిద్ధం చేస్తున్న యువత


సారంగపూర్: గోపాల్‌పేట్ శివారులో నానమ్మ, తాతకు తోడుగా పనులకు వెళ్తున్న బాలుడు

భారీ వర్షాలు తగ్గిన తర్వాత జిల్లా ప్రజలు మళ్లీ యథావిధిగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. నిర్మల్‌రూరల్, సారంగపూర్ మండలంలోని పలు గ్రామాల్లో కొందరు చేన్లలో ఏపుగా పెరిగిన కలుపు తొలగిస్తుండగా.. మరికొందరు వరినాటుకు పొలం సిద్ధం చేస్తూ బిజీగా కన్పించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

నర్సాపూర్(జి) తహసీల్దార్‌గా గజానన్



నర్సాపూర్(జి):మండల తహసీల్దార్‌గా కె.గజానన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ సుమతి, గిర్దావర్ వేణుగోపాల్, ఏఎస్ఓ సాయికృష్ణ, సర్వేయర్ మోహన్‌కృష్ణ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

పెంబి తహసీల్దార్‌గా లక్ష్మణ్

పెంబి: మండల తహసీల్దార్‌గా దూర్వ లక్ష్మణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గాదిగూడ తహసీల్దార్‌గా పని చేసిన లక్ష్మణ్ పెంబికి రాగా.. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ శ్రీధర్ బదిలీపై నిజామాబాద్ జిల్లాకు వెళ్లారు. డీటీ లచ్చిరాం, ఆర్ఐ శ్రవణ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బాబా ఆలయంలో పూజలు

కుంటాల: మండలంలోని కల్లూర్ సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. బాబాకు ఉదయం మంగళస్నానం, అభిషేకం, గురుపూజ, అర్చన, పూజలు నిర్వహించారు.

నులిపురుగుల నివారణతో ఎదుగుదల

- జెడ్పీ సీఈవో సుధీర్‌కుమార్
- గ్రామాల్లో అల్బెండజోల్ మాత్రలు పంపిణీ


దిమ్మదుర్తిలో మాత్ర వేస్తున్న సీఈవో సుధీర్‌కుమార్


భైంసారూరల్: లింగాలో మాత్రలు వేస్తున్న గణేశ్


ముధోల్ కస్తూరిబాలో..


లోకేశ్వరం: గడ్‌చాంద అంగన్‌వాడీ కేంద్రంలో..

మామడ: నులిపురుగులను నివారించడం ద్వారా ఎదుగుదల ఉంటుందని జెడ్పీ సీఈవో సుధీర్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని దిమ్మదుర్తి గ్రామ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రల పంపిణీని ప్రారంభించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మాత్రలు వేసుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు వినోద్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని గడ్‌చాంద అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు నులిపురుగు నివారణ మాత్రలు వేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

కుంటాల: మండల కేంద్రంలోని ఉన్నత, ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు వేశారు. వైద్యురాలు శృతిరెడ్డి, హెచ్ఎంలు నర్సయ్య, ప్రసాద్, దుర్గాభవాని, ఏఎన్ఎంలు సక్కుబాయి, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: మండలవ్యాప్తంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ముధోల్ కస్తూరిబాలో ఎంపీపీ అయేషా అఫ్రోజ్‌ఖాన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఇంద్రూస్ విద్యార్థులకు మాత్రలు వేశారు.

సోన్: మండలంలోని న్యూవెల్మల్, బొప్పారం, కూచన్‌పల్లి, సంగంపేట గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం 863 మందికి నులిపురుగు నివారణ మాత్రలు వేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి సమత, హెల్త్ అసిస్టెంట్ రాజేశ్వర్, ఏఎన్ఎం సునీత, కల్యాణి, సుమలత, ఆశావర్కర్లు పద్మ, లావణ్య, కళావతి పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగు నివారణకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. హెచ్ఈవో కలీమొద్దీన్ ఆధ్వర్యంలో ఓవైసీనగర్ ప్రాథమిక పాఠశాల, మదీనా కాలనీ జెడ్పీ బాలికల ఉన్నత ఉర్దూ మీడియం పాఠశాలలో మాత్రలు వేశారు.

భైంసారూరల్: మండలంలోని లింగాలో సర్పంచు గణేశ్ విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశవర్కర్లు ఉన్నారు.

ఆపదలో ముందుకొస్తున్న దాతలు

సాక్షి ఎఫెక్ట్..


సాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి గ్రామానికి చెందిన రఘు అనే యువకుడు గొంతు సంబంధిత వ్యాధి బారిన పడగా.. ఆసుపత్రిలో వైద్యం చేయించుకునే స్థోమత లేదు. దీంతో అతడి దీన స్థితిపై సాక్షిలో జూలై 30న ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో పలువురు మనసున్న మహారాజులు స్పందించి బాధితుడికి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సాయం పంపుతున్నారు. ఇప్పటివరకు దాతలు రూ.లక్ష వరకు అందించారు. గురువారం గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ కదారి నరేశ్.. సభ్యుల ద్వారా రఘు కుటుంబసభ్యులకు రూ.10వేలు అందించి ఔదార్యం చాటుకున్నారు. నరేశ్‌కు రఘు తండ్రి కృతజ్ఞతలు తెలిపారు.

సిబ్బంది సమయ పాలన పాటించాలి

- కలెక్టర్ వరుణ్‌రెడ్డి
- నర్సాపూర్(జి) సీహెచ్‌సీ తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ వరుణ్‌రెడ్డి

నర్సాపూర్(జి): ఆసుపత్రి సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని కలెక్టర్ వరుణ్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. డ్యూటీ డాక్టర్లు అంజుమ్, రాకేశ్‌ను ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ నుంచి సీహెచ్‌సీగా మారి ఏడాది గడిచినా వైద్యులు, పర్మినెంట్ ల్యాబ్ టెక్నీషియన్ లేరని తెలుపడంతో త్వరలోనే నియమిస్తామని హామీ ఇచ్చారు. నార్మల్ డెలివరీలపై దృష్టిసారించాలని ఆదేశించారు. అనంతరం లేబర్ వార్డు, ల్యాబ్ టెక్నీషియన్ గదులను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచి ఆవరణలో మొక్కలు పెంచాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట పలువురు సిబ్బంది ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


ఖానాపూర్: ఎడ్లబండ్ల ర్యాలీలో బీఆర్ఎస్ నేతలు


బాసరలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు


లక్ష్మణచాంద: మల్లాపూర్‌లో రైతులు, నాయకులు

ఖానాపూర్: రుణమాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు భూక్య జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. బృందావనం కాలనీ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా, బస్టాండ్ మీదుగా జగన్నాథ్‌రావు చౌరస్తా వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఉదయం బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు రాజగంగన్న, పరిమి సురేశ్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

లక్ష్మణచాంద: మండలంలోని మునిపెల్లి, మల్లాపూర్ గ్రామాల్లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, రాంకిషన్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు అడ్వాల రమేశ్, అల్లోల సురేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, బీఆర్ఎస్ నాయకులు శ్యాంసుందర్, భోజన్న, కపిల్, శ్రీధర్, చిన్నారావు, రవీందర్‌రావు, సుధాకర్, బండి ప్రశాంత్, లక్ష్మణ్ పటేల్, గంగాధర్ తదితరులున్నారు.

భైంసారూరల్: రుణమాఫీపై ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయడంతో గురువారం మండలంలోని కామోల్, మాటేగాం గ్రామాల్లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సర్సారెడ్డి, అమేందర్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రతాప్‌సింగ్, రమేశ్, సోలంకి భీంరావు, రవీందర్‌రావు, పండిత్‌రావు, ధర్మాగౌడ్, శ్యాంరావు తదితరులు పాల్గొన్నారు.

మామడ: మండలంలోని కొరిటికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రైతుబంధు మండలాధ్యక్షుడు కాలగిరి గంగారెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌గౌడ్, లింగారెడ్డి,చిన్నారెడ్డి, సాగర్, శ్రీనివాస్, రమేశ్‌రెడ్డి, రఘు పాల్గొన్నారు.

భైంసా: బాసరతోపాటు మండలంలోని ఓని, కిర్గుల్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కోర్వ శ్యామ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

ముధోల్: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అఫ్రోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో రైతులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్‌ఖాలీద్, శ్రీనివాస్‌గౌడ్, పోతన్న యాదవ్, బాబన్న, గోపి, సమీ, బషీర్, విశ్వంభర్, ధర్మేందర్, మనోరంజన్, అశోక్ పాల్గొన్నారు.

తానూరు: రైతు రుణమాఫీ అమలు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటన చేయడంతో బీఆర్ఎస్ నాయకులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. తానూరులో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతారెడ్డి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతితో రైతులకు లాభం


అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త నర్సయ్య

కడెం: వరిలో వెదజల్లే పద్ధతితో రైతులకు లాభం కలుగుతుందని ముథోల్ ఏరువాక శాస్త్రవేత్త నర్సయ్య అన్నారు. మండలంలోని సారంగాపూర్ గ్రామంలో గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వెదజల్లే పద్ధతిలో కలుపు నివారణ పద్ధతులు, మందుల వినియోగం వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజిరెడ్డి, ఏవో సంధ్యారాణి, రైతులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే వైఫల్యమే కారణం'

ఖానాపూర్: ఎమ్మెల్యే వైఫల్యం కారణంగానే ఖానాపూర్‌లో అభివృద్ధి కుంటుపడుతుందని ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్‌నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని రోడ్డు విస్తరణ(వైడింగ్) పనుల్లో జాప్యాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడారు. సదర్మాట్‌కు కాలువ, రెవెన్యూ డివిజన్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయో చెప్పాలన్నారు. ఖానాపూర్ మండలంలో చేపట్టిన సదర్మాట్ బ్యారేజీని నిర్మల్‌కు తరలించుకుపోతే ఆపడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. నిర్మల్ సభలో సీఎం ఇచ్చిన హామీ మేరకు ఖానాపూర్‌కు రూ. 25 కో ట్లు విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దయానంద్, రమేష్, గంగాధర్, శ్రీనివాస్, షారూక్, సలీం, శ్యాం తదితరులు ఉన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పరిశీలన


దిమ్మదుర్తి పాఠశాలలో పరిశీలిస్తున్న సభ్యులు


తరోడాలో వివరాలు తెలుసుకుంటున్న సభ్యులు

మామడ: మండలంలోని పొన్కల్, దిమ్మదుర్తి గ్రామాల్లో గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం సభ్యులు సునీల్‌గౌడ్, ప్రశాంత్, కిశోర్‌గౌడ్ పర్యటించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సెగ్రిగేషన్ షెడ్లు పరిశీలించి నిర్వహణ తీరు తెలుసుకున్నారు. పలు వివరాలు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, ఎంపీఓ గోవర్ధన్, సర్పంచ్ హన్మాగౌడ్, పంచాయతీ కార్యదర్శి మహేందర్, అశ్విత తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: మండలంలోని తరోడా గ్రామంలో గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ కేంద్ర బృందం సభ్యుడు వెంకటేశ్ పర్యటించారు. తడి, పొడి చెత్తను వేరు చేయు విధానం, ఇంకుడుగుంతలు, మరుగుదొడ్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్, చెత్త సేకరించే విధానం, అంగన్‌వాడీ, పీహెచ్‌సీ, పాఠశాలలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట డీఆర్‌డీవో విజయలక్ష్మి, ఎంపీడీవో సురేష్‌బాబు, ఏపీవో శిరీష, సర్పంచ్ శ్వేత, రవికిరణ్ తదితరులున్నారు.

రైతుబీమా వివరాలు నమోదు

లక్ష్మణచాంద: మండలంలోని పలు గ్రామాల్లో ఏఈవోలు ఇంటింటికీ తిరుగుతూ రైతుబీమా వివరాలు నమోదు చేస్తున్నారు. గురువారం మండలంలోని కనకాపూర్, లక్ష్మణచాంద, పీచర క్లస్టర్ ఏఈవోలు సంతోష్, ఉమా మహేశ్వరీ, పవిత్ర నూతనంగా పట్టా పాస్‌పుస్తకం పొంది రైతుబీమాకు నమోదు చేయించుకోని వారి ఇళ్లకు రైతుబీమా నమోదు చేశారు. ఇందులో ఏవో ప్రవీణ్‌కుమార్, ఏఈవోలు సంతోశ్, ఉమా మహేశ్వరి, పవిత్ర ఉన్నారు.

29వ రోజుకు సమ్మె

ఖానాపూర్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం 29వరోజుకు చేరింది. ఈసందర్భంగా కార్మిక సంఘ నాయకులు నాగరాజు, పోశెట్టి, స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమ్మె కారణంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వాపోయారు.

వినతిపత్రం అందజేత

కుభీర్: బీసీ కులవృత్తుల వారికి అందించే రూ.లక్ష సాయం పంపిణీలో తమకు న్యాయం చేయాలని మండలంలోని సొనారి గ్రామస్తులు పలువురు ఎంపీడీవో లింబాద్రికి గురువారం వినతిపత్రం అందజేశారు. అర్హులైనా తమ పేరు జాబితాలో చేర్చలేదని విచారణ జరపాలని కోరారు. నాగనాథ్, విఠల్ తదితరులున్నారు.

బిడ్డకు ముర్రుపాలు తాగించండి


మాట్లాడుతున్న సూపర్‌వైజర్ భారతి

భైంసారూరల్: పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి అన్నారు. గురువారం మండలంలోని పేండ్‌పెల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కవిత, సిబ్బంది వల్లి, శాంత, అంగన్‌వాడీ టీచర్లు యశోద, సంధ్య, ఆశవర్కర్లు, గర్భిణులు తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్ మండలంలో..

దస్తురాబాద్: మండలంలోని భూత్కూర్, బుట్టాపూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు కృష్ణవేణి, సౌందర్య, సంగీత, గీతాంజలి, రాజమణి, ఏఎన్ఎం రాజేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భాషా సామర్థ్యాల పెంపునకే తొలిమెట్టు

లక్ష్మణచాంద: భాషా సామర్థ్యాల సాధన పెంపునకే తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు మండల నోడల్ అధికారి ఫయీం అన్నారు. గురువారం మండలంలోని వడ్యాల్ ఉన్నత పాఠశాలలో రిసోర్స్‌పర్సన్లు శిక్షణనిచ్చారు. తరగతి గదిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉపాధ్యాయులకు వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు అశోక్‌వర్మ, మోహన్, సీఆర్పీలు సుధాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: పాఠశాలల్లోని విద్యార్థుల్లో మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన పెంపునకు కృషి చేయాలని రిసోర్స్ పర్సన్లు ప్రవీణ్, ఎల్లన్నలు పేర్కొన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టుల వారీగా నిర్వహించిన సమీక్షలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సక్రపు గజేందర్, గజపెల్లి నర్సయ్య తదితరులున్నారు.

గ్రామాల్లో ప్రొసీడింగ్ అందజేత

లక్ష్మణచాంద: మండలంలోని మునిపెల్లి, మల్లాపూర్ గ్రామాల్లో గంగపుత్ర సంఘ భవనాలకు రూ.తొమ్మిది లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు గురువారం డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి ఆయా గ్రామాలకు వెళ్లి గంగపుత్ర సంఘాల సభ్యులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాంకిషన్ రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి సురేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు క్రిష్టారెడ్డి, రమేశ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సారె సమర్పణ

ఖానాపూర్: పట్టణంలోని ఉత్తరవాహిని గౌతమి గోదావరి తీరంలో గురువారం శ్రీశైవక్షేత్ర వనితా శక్తి ఆధ్వర్యంలో గంగమ్మకు సా రె సమర్పించారు. మనఅమ్మకు-మనసారెలో భాగంగా మహిళలు పూజలు చేశారు. సందీప్‌శర్మ, జితేందర్, మా ధవి, గీత, వాసవి, రాధిక తదితరులున్నారు.